క్లుప్తంగా

కొండలమ్మకు మొక్కుబడుల సమర్పణ

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకునేందుకు ఆలయంలో ఆదివారం క్యూలైనుల్లో భక్తులు అధికసంఖ్యలో బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాల్ని స్వీకరించారు. భక్తులకు ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి తగు ఏర్పాట్లు చేశారు.

ఆర్థిక సాయం అందజేత

పామర్రు: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవతకు అర్థం చేకూరుతుందని మానవత పామర్రు రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక నాగులేరు కాలువ గట్టున ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇల్లు దగ్ధమైన బాధితురాలు మోపిదేవి కనకదుర్గ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామన్నారు. మానవత సభ్యులు శీతాల ప్రసాద్, శీతాల వెంకట్, పసుపులేటి వెంకటేశ్వరరావు, గుండు కిషోర్, సాయిన కిషోర్ వితరణతో రూ.5,550లను ఆర్థిక సహాయంగా అందించారు. మానవత కన్వీనర్ ఎస్.త్రివిక్రమరావు, ప్రతినిధులు ఎస్.రామారావు, రమేష్, నాగ వెంకటశంకర్, ఓంకార్, రమణ, శివ పాల్గొన్నారు.

బీభత్సం సృష్టించిన గాలివాన

గుడివాడటౌన్: పట్టణంలో ఆదివారం సంభవించిన గాలివాన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. వేగవంతమైన గాలులు, ఉరుములు, మెరుపులు, పిడుగులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుమారు గంటకు పైబడి వీచిన ఈ గాలులు, వర్షంతో ప్రజలు భీతిల్లారు. పిడుగుల కారణంగా స్థానిక ఏలూరు రోడ్‌లోని సబ్ స్టేషన్ సమీపంలో, గుడ్‌మెన్ పేటలో కొబ్బరిచెట్లు దగ్ధంకాగా నందివాడ మండలం జనార్దనపురంలో నాలుగు ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడ్డారు. విద్యుత్ శాఖాధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి తీవ్ర కృషి చేశారు.

స్పందన అర్జీ పరిష్కారం

మండవల్లి: స్పందన కార్యక్రమంలో మార్చి 20న ఇచ్చిన అర్జీపై అధికారులు స్పందించారు. ఏప్రిల్ 14 నుంచి జరుగనున్న గ్రామసభలు సక్రమంగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ పి.మల్లీశ్వరికి ఐక్య వేదిక నాయకులు అర్జీ అందజేశారు. దీంతో ఎంపీడీఓ స్పందించి ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ ఎస్‌వీ రాధిక ద్వారా, గ్రామ సభల షెడ్యూల్‌ను ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావుకు పంపారు. ఆమె వారి నుంచి ఎండార్స్‌మెంట్ తీసుకున్నారు. షెడ్యూల్ పది రోజుల ముందే పంపడం పట్ల భాస్కరరావు, మండల అధ్యక్షుడు టి.అప్పారావు, కె.సూర్యారావు, కె.మార్కురాజు హర్షం వ్యక్తం చేశారు.

అలరించిన సత్య హరిశ్చంద్ర నాటకం

పామర్రు: స్థానిక ఉండ్రపూడి – పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మట్టా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా బత్తిన సరిత గుడివాడ బృందం వారిచే తొలుత భరత నాట్య ప్రదర్శన నిర్వహించామన్నారు. అనంతరం తెనాలి గ్రామానికి చెందిన శ్రీ శారదా నాట్యమండలి సభ్యులచే సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం ప్రదర్శించారు. నాటకం ఆద్యంతం రంగురంగుల సెట్టింగ్‌లతో హరిశ్చంద్రుని సత్య బోధనలతో అలరించింది. కార్యక్రమంలో సభ్యులు డి.డి.ప్రసాద్, ఆలయ అర్చకులు అగ్నిహోత్రం రామాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.సత్యవతి, సిబ్బంది శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహారావుకు నివాళి

గుడివాడటౌన్(నందివాడ): ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణుడు పిన్నమనేని లక్ష్మీ నరసింహారావు వర్ధంతిని మండలంలోని అనమనపూడి గ్రామ శివారు వద్ద ఆదివారం జరిగింది. నందివాడ మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు 50 ఏళ్ల పాటు అనేక వ్యాధులకు ప్రకృతి వైద్యం ద్వారా నయంచేసిన ఘనత ఈయనకే దక్కుతుందని స్థానికులు అన్నారు. ఆయన మృతి ప్రకృతి వైద్యానికి, పరిసర ప్రాంత ప్రజలకు తీరనిలోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో పున్నయ్య చౌదరి, బాలయ్య, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి వెండి పడగ విరాళం



ముదినేపల్లిరూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి దాతలు ఆదివారం విరాళమందించారు. మచిలీపట్నంకు చెందిన గుండు వీరబ్రహ్మం, విమలకుమారి దంపతుల కుమారుడు ధీరజ్‌నాగసాయి 270 గ్రాముల వెండి నాగపడగను ఆలయ కార్యాలయంలో చైర్మన్ శొంఠినాగరాజుకు అందజేయగా దాతలకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సుబ్బారాయుడిని రాష్ట్రగౌడ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు మాదు శివరామకృష్ణ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ శొంఠినాగరాజు, అర్చకులు స్వాగతం పలికారు.

టెన్‌షన్‌కు దూరంగా..

- పదిలో పట్టుకు విద్యార్థులు సన్నద్ధం
- నేటి నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు
- నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళిక



గుడివాడలో పాఠ్యాంశాలు అభ్యసిస్తున్న విద్యార్థినులు(ఫైల్)



'స్ఫూర్తి' కరదీపిక

గుడ్లవల్లేరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలంటే చాలా మంది విద్యార్థుల్లో టెన్షన్ ఉంటుంది. అమ్మో పాసవుతామో లేదో...అన్న భయం వెంటాడుతుంది. కాని ఆ ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో ఏ మాత్రం టెన్షన్ కనబడదు. దానికి కారణం ఆ పాఠశాలల్లో టెన్త్ పిల్లలకు డీ–గ్రేడ్ వచ్చిందంటే చాలు తాము న్నామంటూ వారిని ఆ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందంజలో ఉంటున్నారు. అదే అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల. కంటికి రెప్పలా కాపాడుకుంటూ పరీక్షల్లో పాసయ్యేంతవరకూ వదిలిపెట్టకుండా పాఠాల్ని సునాయాసంగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఈ హైస్కూల్స్‌లో గత విద్యా సంవత్సరాల్లో టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. గతంలో ఈ హైస్కూల్స్ పాటించిన నియమాల వలన ఈ విజయపరంపర లభించింది.

ఉత్తమ మార్కులు సాధిస్తాం..



కఠినంగా ఉన్న పాఠ్యాంశాల్లో తలెత్తే సందేహాలను ఉపాధ్యాయులు సులభతరంగా వివరిస్తున్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో గ్రూపులుగా విభజించి క్విజ్‌లు నిర్వహిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టుకు గంట సమయాన్ని తీసుకుంటున్నారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులను ఎలా ఇవ్వాలో ఆయా సబ్జెక్టుల టీచర్లు అర్థమయ్యే విధంగా చెబుతున్నారు. ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధతో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తాం..

– కె.ఏసుకుమారి, ఐ.కావ్య, టెన్త్ విద్యార్థినులు

'స్ఫూర్తి'తో ముందంజ..



అనుభవం కలిగిన ఉపాధ్యాయులు తయారు చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక నుంచి జిల్లా వ్యాప్తంగా వెలువడిన 'స్ఫూర్తి' కరదీపిక వలన టెన్త్‌లో పట్టు సాధించేందుకు ముందంజలో విద్యార్థులు ఉన్నారు. ముందు నుంచే విద్యార్థులు ఏ రోజూ పాఠశాలకు గైర్హాజరు కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులంతా సమష్టిగా కృషి చేస్తున్నాం. స్టడీ అవర్స్ ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాం. పబ్లిక్ ఎగ్జామ్స్ కోసం ముందు నుంచే క్వార్టర్లీ, ఆఫర్లీ పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు, జవాబులపై ముఖ్యమైన వాటిని విద్యార్థులకు బోధించాం.

– కె.ఆశారాణి, ఇంగ్లిషు టీచర్

టెన్త్‌లో విజయం తథ్యం..



సినిమా, టీవీ, క్రికెట్, సెల్‌ఫోన్, చార్జింగ్‌కు దూరంగా ఉంటే విద్యార్థులకు 70 శాతం సమయం కలిసొస్తుందని శిక్షణ ఇస్తున్నాం. తెల్లవారుజామున 4 నుంచి 9 గంటలలోపు గణితం, సైన్సు, సోషల్, ఇంగ్లిషు సబ్జెక్టులు చదువుకోవాలి. తేలికగా జీర్ణమయ్యే విధంగా భోజనంలోకి పప్పు, ఆకు కూరలు, మజ్జిగను వాడాలి. నిద్ర, నిత్యకృత్యాలకు మినహాయించి ఉన్న తక్కువ సమయంలో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలి. అత్యంత ప్రశాంతమైన స్థలాన్ని చదువుకునేందుకు ఇంటి వద్ద ఎన్నుకోవాలి. పరీక్షలకు అవసరమైన పుస్తకాలను చేతికి అందుబాటులో ఉంచుకోవటం ముఖ్యం.

– తులసి, ఎస్ఎస్ టీచర్.

అభివృద్ధి పనులు చేశాం.. ఆదరించండి



కైకలూరు(కలిదిండి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేయించామని, ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు చెప్పారు. కోరుకొల్లు గ్రామంలో ఆదివారం మూడో రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం వానలో సైతం నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజు, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, వైస్ చైర్మన్ పాము రవికుమార్, వైస్ ఎంపీపీ నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు చెన్నంశెట్టి శిరీష, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏలూరు జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ చాన్‌భాషా, నాయకులు చెన్నంశెట్టి కోదండరామయ్య, భగవానులు, ఫ్రాన్సిస్, డాక్టర్ జాన్ విక్టర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, గృహసారథులు, ఎస్ఐ మణికుమార్, ఈఓపీఆర్డీ శ్రవణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే డీఎన్నార్



లబ్ధిదారులకు ఆసరా చెక్కును అందిస్తోన్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు(కలిదిండి): రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు పంపిణీ కార్యక్రమం కలిదిండి హైస్కూల్‌లో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యేను మహిళలు ఘనంగా ఆహ్వానించారు. జ్యోతిప్రజ్వలనతో సభను ప్రారంభించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందేశాన్ని వినిపించారు. అనంతరం మండలానికి చెందిన మూడో విడత రూ.13.94 కోట్ల నమూనా చెక్కును స్వయం శక్తి సంఘాలకు ఎమ్మెల్యే డీఎన్నార్ అందించారు. పలువురు డ్వాక్రా మహిళలు వారి మాటల ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్వాక్రా సంఘాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే, నేడు సీఎం జగన్ ఆర్థిక దన్ను అందించి స్వయం ఉపాధి చూపుతున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంతగా మహిళాభివృద్ధికి కృషి చేస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ మహిళ సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, కలిదిండి సర్పంచ్ మసిముక్కు మారుతీప్రసన్న, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఎంపీటీసీలు గోదావరి సత్యనారాయణ, రావడి బాలబాలాజీ, సర్పంచ్‌లు తిరుమలశెట్టి జ్యోతి, మహాదేవ విజయబాబు, అనపర్తి వడ్డీకాసులు, ద్రోణాద్రి నాగలక్ష్మి, నున్న రాజేశ్వరి, గండికోట ఏసుబాబు, బత్తిన ఉమామహేశ్వరరావు, ఆల రాము, నరహరిశెట్టి నరసయ్య పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి



పామర్రులో వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, నిర్వాహకులు

పామర్రు: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక నాలుగురోడ్ల కూడలి సమీపంలో లైఫ్ కేర్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమైనదన్నారు. రాబోయే కాలంలో ఈ వైద్యశాల ద్వారా మంచి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ మునుస్వామి మాట్లాడుతూ.. మా వైద్యశాల ద్వారా జనరల్ మెడిసన్, సర్జన్, న్యూరాలజీ, గైనకాలజీ, ఆర్థో తదితర సేవలను అందజేస్తున్నామన్నారు. 24 గంటల వైద్య సేవలు, ల్యాబ్ సౌకర్యం, ఫార్మసిస్ సౌకర్యం, అంబులెన్సు సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వైద్యశాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

గుడివాడటౌన్: పది పరీక్షలకు సర్వం సిద్ధమైంది. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పురపాలక ఖ్యాతి నిలపాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ఏజీకే హైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ విజయం సాధిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మినరల్ వాటర్ సరఫరా

గుడివాడటౌన్: రోటరీక్లబ్ గుడివాడ సేవా కార్యక్రమాలలో భాగంగా సోమవారం నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షల్లో పాల్గొంటున్న విద్యార్థులకు కూలింగ్ మినరల్ వాటర్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీక్లబ్ సభ్యులు తెలిపారు. స్థానిక మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌ను కేంద్రంగా చేసుకుని కూలింగ్ వాటర్ క్యాన్‌లను అన్ని సెంటర్లకు సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆలోచన అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రమణమూర్తి, కార్యదర్శి డి.నరేష్, కోశాధికారి కిరణ్ బాబు, సభ్యులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, మాధవ్‌కుమార్, మారుతీకుమార్ పాల్గొన్నారు.

అర గంట ముందే రావాలి

తోట్లవల్లూరు: మండలంలోని నాలుగు జెడ్పీ పాఠశాలలకు చెందిన 337 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖాధికారి జి.వెంకటేశ్వరరావు తెలిపారు. వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు తోట్లవల్లూరు కేంద్రంలో, దేవరపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులు పెనమకూరు కేంద్రంలో పరీక్షలకు హాజరౌతారని చెప్పారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అరగంట ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

భారీ అన్నసమారాధన

గుడివాడటౌన్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక నెహ్రూచౌక్ కైకాలవారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం శాంతి నిమిత్తం భారీ అన్నసమారాధన జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పెరుమాళ్ల శ్రీధర్, ఎస్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, గోపాల్, ఎన్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎన్‌వీ నారాయణ, వాసు, మల్లికార్జునరావు, వై సుబ్రహ్మణ్యేశ్వరరావు

ముదినేపల్లిరూరల్: మండలంలోని శ్రీహరిపురం శివారు చేవూరుపాలెం రామాలయం వద్ద ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆనందాసు శివనాగేంద్ర సమారాధనను పర్యవేక్షించారు. సమారాధనలో 2 వేల మంది భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు.

వెంకటేశ్వరునికి పట్టువస్త్రాల సమర్పణ



వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీవెంకటేశ్వస్వామి శత జయంతి బ్రహ్మోత్సవాలు పురస్కరించుని ఎమ్మెల్యే కైలేఅనిల్‌కుమార్ శనివారం రాత్రి అలివేలు మంగా సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 100 ఏళ్ల చరిత కలిగిన వెంకటేశ్వరస్వామి పట్టు వస్త్రాలను సమర్పించటం చాలా సంతోషంగా ఉందన్నారు. దీపోత్సవంలో 500 మంది మహిళలు పాల్గొని దీపాలు వెలిగించారు. వేద పండితుల మంత్రోచ్చరణలతో ఆలయంలో శ్రీనివాసుని నామం మార్మోగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వీరపనేని శ్రీనివాస రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్, మాజీ సర్పంచ్ ఎలిసి దేవిడ్‌రాజు, పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు పల్లా అరవింద్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆటిజం డే

ఎలకుర్రు(పామర్రు): ఆటిజంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు సురేష్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి ఎలకుర్రు గ్రామంలో కె.డి.బి.ట్రస్ట్ ప్రాంగణంలో ప్రపంచ ఆటిజం డే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటిజంతో జన్మించిన పిల్లలను వారి తల్లిదండ్రులు పునరావాస కేంద్రాల్లో తప్పని సరిగా చేర్పించాలన్నారు. ఆటిజంతో జన్మించిన వారిని ఈ కేంద్రాలు అక్కున చేర్చుకుని వారికి తగిన శిక్షణ ఇస్తున్న కె.డి.బి. ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ట్రస్ట్ నిర్వాహకుడు కాశీనాథుని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ప్రతి నెలలో నాలుగు లేక ఐదు సార్లు ట్రస్టులో క్లినిక్ నిర్వహించి సేవలను అందిస్తున్నామన్నారు. అనంతరం సురేష్ చంద్రారెడ్డిని సన్మానించారు. అనంతరం కెఎల్ఎన్ స్వప్న బృందం విద్యార్థులచే నిర్వహించిన పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కెడిసిసి విశ్రాంత బ్యాంక్ మేనేజర్ వి.రత్నప్రసాద్, సహకార భూమి పత్రిక సంపాదకులు ఎస్‌కే అక్బర్ పాషా, డీఈడ్ స్పెషల్ ఎడ్యుకేషన్(ఎంఆర్) కళాశాల అధ్యాపకులు సి.అపర్ణ, వి.ప్రియాంక్, జి.స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

'అందరి వాడిగా ఉంటా'



ఎమ్మెల్సీ జయమంగళను సన్మానిస్తున్న ప్రజలు

కైకలూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంతో తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని ప్రజలకు సేవచేస్తూ అందరివాడిగా మన్ననలు పొందుతానని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఇటీవల ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఆటపాకలో ఆయన నివాసం వద్ద పలు గ్రామాల ప్రజలు జయమంగళను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీడీపీలో ఎన్నో అవమానాలు పడుతున్న తనను పిలిచి ఎమ్మెల్సీ చేసి మాట నిలబెట్టుకున్నారని జయమంగళ చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవచేస్తానన్నారు. నాయకులు నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, ప్రజలు పాల్గొన్నారు. కోరుకొల్లు గ్రామంలో సీతాలక్ష్మణ హనుమాన్ సమేత కోదండరామాలయంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెన్నంశెట్టి కోదండరామయ్య, నాగరాజు, అమజాల బాబులు, వడ్డి గంగరాజు, నీలపాల భోగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఈదులమద్దాలి(పెదపారుపూడి): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఈదులమద్దాలి గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో డ్రెయినేజీ, అంతర్గత రోడ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధింత అధికారులను పిలిచి సమస్యలను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

అర్హులందరికీ పథకాలు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కై లే మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పని చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య వచ్చిన తనకు ఫోన్ ద్వారా అయిన సమస్యను చెబితే వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష, సర్పంచ్‌లు వంగర హిమబంధు, గోళ్ల సోమేశ్వరరావు, ప్రత్తిపాటి హర్షవర్థన్‌రావు, పాతూరి రమేష్, తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీఓ టి.సీతామహాలక్ష్మి, నాయకులు చేబ్రోలు సుజాత, వంగర చంద్రం, బండ్రెడ్డి బాబూరావు, కోటేశ్వరరావు, పానుగుమాటి సువర్ణరాజు, నమా వెంకటేశ్వరరావు, చిగురుపాటి శ్రీధర్, కుమ్మరి రాజేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం



గుడివాడలో మట్టలతో ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు



జమీగొల్వేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవరెండ్ ఏసుదాసు



మండవల్లి ఆర్సీఎం చర్చి వద్ద ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ కిషోర్ తదితరులు

వాడవాడలా ఘనంగా వేడుకలు

గుడివాడటౌన్: మూడు నియోజకవర్గాల పరిధిలో మట్టల ఆదివారం వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యెరుషలేం దేవాలయానికి పయనిస్తున్న ఏసుక్రీస్తుకు అప్పటి క్రైస్తవులు ఖర్జూర మట్టలు, ఒలీవ కొమ్మలు చేతబట్టి ర్యాలీ చేశారు. పూలతో అలంకరించిన ఈత మట్టలతో వీధుల్లో ఊరేగింపులు నిర్వహించారు.

పామర్రులో పండుగ మహోత్సవం

పామర్రు: మండల పరిధి జమీగొల్వేపల్లి, పెదమద్దాలి, బల్లిపర్రు, రాపర్ల తదితర సంఘాల్లో రెవరెండ్ కె.యేసుదాసు, పాస్టర్ కె.కమలేషన్ ఆధ్వర్యంలో యెరుషలేం జయ ప్రవేశం ఆరాధనలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. చిన్నారులు ఈత మట్టలు చేతపట్టుకుని దేవుని స్తుతిస్తూ ర్యాలీలు చేపట్టారు. అనంతరం ఆరాధనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.ప్రమీల, కె.మేరమ్మ, జె.మేరియ, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు సంఘ కాపరులు, క్రీస్తు విశ్వాసులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

ముదినేపల్లిరూరల్: మండలంలోని ప్రార్థనా మందిరాల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో విశ్వాసులు ప్రార్థనలు జరిపి మట్టల పండుగ నిర్వహించారు. పాస్టర్లు ఉచ్చుల విజయ్‌కుమార్, సుధాకర్, నిర్వాహకులు ప్రభుదాస్, స్వర్ణన్‌రాజు ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి. పాస్టర్లు మట్టల పండుగ విశిష్టత తెలిపారు.

ఆర్సీఎం చర్చిలో..

మండవల్లి: మండవల్లి ఆర్సీం చర్చిలో మట్టల ఆదివారం ఘనంగా చేశారు. ఈ సందర్భంగా భైరవపట్నం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కిషోర్, సహాయ గురువులు కిరణ్ సంఘస్తులకు ఉపదేశించారు. తోటివారికి ఏవిధమైన హాని కలుగకుండా సత్ప్రవర్తనతో మసలుకోవాలని సూచించారు. చర్చి పెద్దలు మెండా సురేష్, ఏసుదాసు, నెహ్రూ, గ్రామస్తులు పాల్గొన్నారు.